# DIGITAL MAGAZINES
BY

way2news
#IndiaReadsWay2News

NEXT LEVEL
SHORT NEWS
हिंदी | தமிழ் | తెలుగు | ಕನ್ನಡ | മലയാളം
मराठी | ગુજરાતી | বাংলা

Trusted By **5Crore** Indians

way2news®
#IndiaReadsWay2News

6th May

# రైతు నేస్తం

EVERY FRIDAY



## జీవామృతం

సేంద్రీయ జీవ ఎరువులు

SWIPE LEFT

# మన మాతృభూమిని సుసంపన్నం చేద్దాం

జీవామృతం.. సేంద్రీయ ఎరువుగా, మొక్కల పెరుగుదలకు బూస్టర్‌గా దోహదపడుతుంది. ఇందులో సూక్ష్మజీవులు పుష్కలంగా ఉంటాయి. ఇవి నేల సత్తువ/భూసారము, పంటల ఉత్పాదకతను మెరుగుపరచడంలో సహాయపడతాయి.

మొక్కల పెరుగుదలకు అవసరమైన నత్రజని, భాస్వరం, పొటాషియం వంటి పోషకాలను అందించడానికి జీవామృతం దోహదపడుతుంది.



## జీవామృతం ఎలా చేయాలి?

**కావాల్సిన పదార్థాలు**

- దేశీయ ఆవు పేడ – 10కేజీలు
- నీరు – 180 లీటర్లు
- దేశీయ ఆవు మూత్రం – 10 లీటర్లు
- దేశీయ బెల్లం – 1 కేజీ
- చిరుధాన్యాల పిండి – 2 కేజీలు
- సేంద్రీయ మట్టి – 1 కేజీ
- 200 లీటర్ల సామర్థ్యం గల డ్రమ్



# సులభమైన పద్ధతి - స్టెప్ 1

సుమారు 200 లీటర్ల సామర్థ్యం ఉన్న డ్రమ్ తీసుకోండి

అందులో దేశీయ ఆవు పేడ వేసి, 20 లీటర్ల నీరు పోసి కలపండి.

తర్వాత 10 లీటర్ల దేశీయ మూత్రం కలపండి.(ఆవు మూత్రం నిల్వ ఉన్నదైతే మరింత సమర్థంగా పనిచేస్తుంది)



## సులభమైన పద్ధతి - స్టెప్ 2

–ఇప్పుడు దేశీయ బెల్లంను అందులో కలిపి బాగా
మిక్స్ చేయాలి.

–తర్వాత చిరుధాన్యాల పిండి కూడా కలపండి

–చివరగా ఓ కేజీ సేంద్రీయ మట్టిని జత చేయండి

**‘‘ఇప్పడు డ్రమ్ మూత
బిగ్గరగా పెట్టి.. ఎండ
తగలకుండా 3 రోజులు
ఉంచాలి’’**



## 3 రోజుల తర్వాత

ఇప్పుడు వాడటానికి జీవామృతం సిద్ధమైంది. దీన్ని పంటలకు పెట్టే నీటిలో కలపొచ్చు లేదా స్ప్రే పద్ధతిన పిచికారీ చేయొచ్చు.

జీవామృతాన్ని గరిష్ఠంగా 7 రోజుల వరకు వాడొచ్చు. అంతకంటే ఎక్కువ రోజులు వాడొద్దు.

ఇక డ్రమ్‌లో ఉన్న మిశ్రమాన్ని కర్రతో ప్రతిరోజూ 3 సార్లు కలపాలి.



# జీవామృతంతో ఉపయోగాలు

–అన్ని రకాల పంటలకు దీన్ని వాడొచ్చు

–భూమిలో వానపాములు పెరుగుతాయి

–భూసారం మెరుగుపడుతుంది

–విత్తన శుద్ధికి అనుకూలం

–సూక్ష్మజీవుల పెరుగుదలకు దోహదం





## ఎలా వాడాలి?

జీవామృతం పైన ఏర్పడే పొరను తొలగించి వాడాలి.

ఎంత స్ప్రే చేయాలనేది పంటను బట్టి మారుతుంది.

ఏ పంటకైనా 10 లీటర్ల నీటిలో ఒక లీటర్
జీవామృతాన్ని కలిపి స్ప్రే చేయాలి.

**''సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను ఎంచుకుందాం''**

**''ఈ సమాచారాన్ని కుటుంబ సభ్యులు, స్నేహితులతో పంచుకోండి''**

way2news
#IndiaReadsWay2News

# Liked our content

Share it with your loved ones

5,00,00,000

యూజర్లు విశ్వసించిన యాప్

Download Now

GET IT ON Google Play

Download on the App Store